# ఇండియన్ ఎకానమీ

## పారిశ్రామిక రంగం – సేవలు

- భారత్‌లో ప్రణాళికా అభివృద్ధి విభాగాన్ని ఏర్పాటు చేసిన సంవత్సరం – 1944
- భారత్‌లో తొలి పారిశ్రామిక తీర్మానాన్ని చేసిన సంవత్సరం – 1948, ఏప్రిల్ 6
- స్వాతంత్ర్యానంతరం తొలి పారిశ్రామిక తీర్మానాన్ని చేసిన సంవత్సరం – 1948
- మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ప్రాధాన్యం ఇచ్చిన పారిశ్రామిక తీర్మానం – 1948
- 1948 పారిశ్రామిక తీర్మానం పరిశ్రమలను ఎన్ని వర్గాలుగా విభజించింది – 4 వర్గాలు
- 1956 పారిశ్రామిక తీర్మానాన్ని ప్రకటించిన సంవత్సరం – 1956, ఏప్రిల్ 30
- 'సామ్యవాద సమాజ స్థాపన'కు ప్రాధాన్యం ఇచ్చిన పారిశ్రామిక తీర్మానం – 1956
- 'ఆర్థిక రాజ్యాంగం'గా పేరొందిన పారిశ్రామిక తీర్మానం – 1956
- పరిశ్రమల అభివృద్ధి – క్రమబద్ధీకరణ చట్టాన్ని చేసిన సంవత్సరం – 1951
- లైసెన్సింగ్ విధానాల లోపాల పరిశీలనకు ఏర్పాటుచేసిన కమిటీ – హజారే కమిటీ
- పారిశ్రామిక తీర్మానం – 1977ను ఏ ప్రభుత్వం ప్రకటించింది – జనతా ప్రభుత్వం
- పారిశ్రామిక తీర్మానం – 1977లో ప్రాధాన్య రంగం – చిన్న పరిశ్రమలు
- జిల్లా పారిశ్రామిక కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించిన తీర్మానం – 1977
- వెనుకబడిన జిల్లాల్లో పరిశ్రమలను అభివృద్ధి చేయడం అనేది దేనికి సంబంధించిన భావన – ఆర్థిక ఫెడరలిజం
- 'ఆర్థిక ఫెడరలిజం' అనే భావనను తెలిపిన పారిశ్రామిక తీర్మానం – 1980
- మొదటిసారిగా పర్యావరణ సమతౌల్యాన్ని ప్రస్తావించిన తీర్మానం – 1980
- 'భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్' పరిశ్రమ నిర్మాణం ఏ ప్రణాళికలో పూర్తయ్యింది – మూడో ప్రణాళిక
- 'సంయుక్త రంగం' ఏర్పాటు చేసిన పారిశ్రామిక తీర్మానం ఏ సంవత్సరంలోది? – 1970
- 'న్యూక్లియస్ సంస్థలు' అనే భావనను ప్రవేశపెట్టిన తీర్మానం – 1980
- లైసెన్సుల విస్తృత ఏకీకరణ (Broad Bonding) పథకాన్ని ప్రవేశపెట్టిన సంవత్సరం – 1984
- పారిశ్రామిక విధానం – 1991ని ప్రవేశపెట్టిన సంవత్సరం – 1991, జులై 24
- విదేశీ మారక ద్రవ్య నియంత్రణ చట్టాన్ని (FERA) చేసిన సంవత్సరం – 1973
- FERA ను సవరించి విదేశీమారక ద్రవ్య నిర్వహణ చట్టాన్ని (FEMA) ప్రవేశపెట్టిన సంవత్సరం – 1998
- 'పారిశ్రామిక, వ్యవసాయ, విత్త వాణిజ్య సంస్థల్లో ప్రభుత్వ యాజమాన్యం, నిర్వహణే ప్రభుత్వ రంగం' అని అన్నది – హెన్సన్
- ప్రభుత్వ శాఖ అధీనంలో నిర్వహించే సంస్థలు – శాఖాపరమైన సంస్థలు (Departmental Undertaking)
- శాఖాపరమైన సంస్థలకు ఉదాహరణలు – రైల్వేలు, పోస్టల్
- ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటు చేసే సంస్థలు – ప్రభుత్వ కార్పొరేషన్లు
- ప్రభుత్వ కార్పొరేషన్లకు ఉదాహరణలు – LIC, FCI, IOC, STC మొదలైనవి
- కంపెనీల చట్టం నిబంధనల మేరకు జాయింట్ స్టాక్ కంపెనీ పద్ధతిలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థలను ప్రభుత్వ కంపెనీలు అంటారు.

- ప్రభుత్వ కంపెనీలకు ఉదాహరణ – HMT, హిందుస్థాన్ షిప్‌యార్డ్, ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమ
- 1951లో ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య – 5
- 1951లో ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడి విలువ – రూ. 29 కోట్లు
- స్థూల స్థిర మూలధన కల్పన (GFCF) అంటే ఏమిటి?

  జ: CGO ఉత్పత్తి మదింపు ప్రకారం, నిర్మాణం, యంత్రాలు, పరికరాల కింద మదింపు చేసిన మూలధన వస్తువులన్నింటినీ కలిపితే వచ్చేది.

## పారిశ్రామిక రంగం – ఆర్థిక సంస్కరణలు

- ఆర్థిక సంస్కరణల్లో ప్రధాన అంశాలు – సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ
- ప్రభుత్వ నిబంధనలు, నియంత్రణలను సులభతరం చేయడం అనే విధానం – సరళీకరణ (Liberalisation)
- ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంచే అంశం – ప్రైవేటీకరణ (Privatisation)
- ప్రభుత్వరంగ సంబంధిత సంస్థల నియంత్రణ, నిర్వహణలను ప్రైవేట్ రంగానికి అప్పగించే విధానం – ప్రైవేటీకరణ
- ప్రభుత్వ రంగానికి కేటాయించిన రంగాల్లోకి ప్రైవేట్ రంగాన్ని అనుమతించే ప్రక్రియ – ప్రైవేటీకరణ
- ఒక దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలతో కలిపి వేయడం – ప్రపంచీకరణ (Globalisation)
- ఇంగ్లండ్‌లో ఆర్థిక సంస్కరణలను ప్రారంభించింది – మార్గరెట్ థాచర్
- అమెరికాలో ఆర్థిక సంస్కరణలను ప్రారంభించింది – రోనాల్డ్ రీగన్
- భారత్‌లో ఆర్థిక సంస్కరణలను ప్రారంభించింది – పి.వి. నరసింహారావు
- ప్రైవేటీకరణ అనే పదాన్ని మొదటగా ప్రస్తావించింది – పీటర్ డ్రక్కర్
- ప్రైవేటీకరణ అనే పదాన్ని మొదటిసారిగా ఏ గ్రంథంలో ప్రస్తావించారు? – The Age of Discontinuity
- 'The Age of Discontinuity' అనే గ్రంథ రచయిత – పీటర్ డ్రక్కర్
- మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రైవేటీకరణ చేసిన సంవత్సరం – 1980
- భారత్‌లో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన సంవత్సరం – 1991, జులై 24
- నూతన పారిశ్రామిక విధానం చేపట్టిన సంవత్సరం – 1991, జులై 24
- నూతన ఆర్థిక విధానం లక్ష్యాలు – ఆర్థిక వృద్ధిరేటు పెంపు, ఆదాయ, ప్రాంతీయ అసమానతలు తగ్గించడం, సంపూర్ణ ఉద్యోగిత, పేదరికం తగ్గింపు
- 'ఆర్థిక కార్యకలాపాలు జాతుల రాజకీయ సరిహద్దులు దాటి విస్తరించడమే ప్రపంచీకరణ' అని తెలిపింది – దీపక్ నాయర్
- ప్రపంచ దేశాల మధ్య ఏయే అంశాల్లో స్వేచ్ఛా ప్రవాహం ఉంటే దాన్ని ప్రపంచీకరణ అంటారు?

  జ: 1) వస్తుసేవలు 2) మూలధనం 3) శ్రామికులు 4) సాంకేతిక పరిజ్ఞానం
- ప్రపంచీకరణ వల్ల లాభాలు ఏవి?

  జ: విదేశీ పెట్టుబడుల లభ్యత, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ల విస్తరణ, నాణ్యమైన ఉత్పత్తులు, ఉపాధి, అభివృద్ధి
- భారత్‌లో ప్రపంచీకరణకు తీసుకున్న చర్యలు

  1) రూపాయి విలువ సవరణ 2) దిగుమతుల సరళీకరణ 3) విదేశీ పెట్టుబడుల ఆకర్షణ
- సరళీకృత మారక ద్రవ్య యాజమాన్య వ్యవస్థ (LERMS) ను ప్రవేశపెట్టింది – 1992 – 93

**రచయిత: దాసరి రాజేందర్**



www.eenadupratibha.net